## డెంగ్యూతో ఇంటర్ విద్యార్థి మృతి

**చిన్నశంకరంపేట, జూలై 29, ప్రభాతవార్త:** డెంగ్యూ లక్షణాలతో ఇంటర్ విద్యార్థి మృతి చెందిన సంఘటన మండల పరిధి సూరారం గ్రామంలో సోమవారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన సరస్వతి, వెంకటేశంల పెద్దకుమారుడు కుమ్మరి నిఖిల్(నాని 17), భాగ్యనగరంలోని బోరంపేటలోని శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతన్నాడు. ఈనెల 19న కళాశాల విద్యార్థులకు హోమ్ సిక్ సెలవులు ఇవ్వడంతో తల్లిదండ్రులు కుమ్మరి నిఖిల్‌ను ఇంటికి తీసుకొని వచ్చారు. ఆదివారం ఉదయం కుమ్మరి నిఖిల్ ఒక్కసారిగా అస్వస్థతకు గురికాగా చేగుంటలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి రక్తపరీక్షలు చేయించగా డెంగ్యూ అని తేలిందని, తెల్ల రక్తకణాలు పూర్తిగా పడి పోయాయని వైద్యులు తెలిపారు. చికిత్స నిమిత్తం భాగ్యనగరంలో రెనోవా ఆసుపత్రికి తరలించారు కుటుంబ సభ్యులు. అదేరోజు అర్ధరాత్రి నిఖిల్ మృతి చెందడంతో గ్రామంలో విషాదచాయలు అలుముకు న్నాయి. ప్రతి ఒక్కరితో కలిసి మెలిసి ఉండేవాడని, హఠాత్తుగా నిఖిల్ మరణం జీర్ణించుకోలేకపోతున్నామని, మిత్రులు, గ్రామస్తులు తెలిపారు. చేతికందిన కొడుకు తమను సాకుతాడనుకుంటే మమ్మల్ని ఒంటరి చేసి వెళ్లిపోయాడని తల్లితండ్రులు రోదించిన తీరు పలువురిని కంటతడి పెట్టించాయి.



# మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
# వార్త

## అమ్మవార్లను దర్శించుకున్న నర్సాపూర్ మెజిస్రేట్ కోర్టు జడ్జి



**నర్సాపూర్, జూలై 29, ప్రభాతవార్త :** ఆషాఢ మాసం సందర్భంగా నర్సాపూర్‌లో నిర్వహిస్తున్న బోనాల ఉత్సవాల్లో భాగంగా సోమవారం మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి కె.అనిత శ్రీ దుర్గమ్మతల్లి, శ్రీనల్లపోచమ్మ తల్లి దేవాలయాలను మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దుర్గప్పగారి అనసూయ అశోక్‌గౌడ్‌తో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నర్సాపూర్ మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి కె.అనిత, నర్సాపూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దుర్గప్పగారి అనసూయ అశోక్‌గౌడ్ లు అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రజలు ఎల్లప్పుడు సుఖ సంతోషాలతో, పాడిపంటలతో సుభిక్షంగా ఉవంచాలని వారు అమ్మవార్లను వేడుకున్నారు. ఈకార్యక్రమంలో కోర్టు సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసిన ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

## నిధులు మంజూరు చేయండి

**మంత్రి తుమ్మలను కలిసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి**

**పటాన్‌చెరు, జూలై 29, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి, పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్‌యార్డులో నిర్మిస్తున్న నూతన దుకాణాలసముదాయం నిర్మాణ పనులకు సంబంధించిన నిధులు అంశంపై చర్చించి, నిధుల విడుదలకు ఆదేశాలు జారీ చేయాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా హైదరబాద్‌లోని మంత్రి నివాసంలో కలిసి వినతిపత్రం అందచేశారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న వ్యవసాయ మార్కెట్ యార్డులో 20 కోట్ల 40లక్షల రుపాయల వ్యయంతో 168 దుకాణాల సముదాయం నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేసి పనులు ప్రారంభించడం జరిగిందని మంత్రికి తెలిపారు. నిధుల కొరత మూలంగా పనులు మధ్యలోనే నిలిపివేయడం జరిగిందని, వెంటనే నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభమయ్యేలా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు త్వరలో ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు జారీ చేస్తామని హామీ ఇచ్చారు.

## పోచమ్మ తల్లికి వెండి చీర బహూకరణ



పోచమ్మ తల్లి అమ్మవారికి వెండి చీరను బహూకరిస్తున్న దృశ్యం

**అమీన్‌పూర్, జూలై 29 ప్రభాతవార్త:** అమీన్‌పూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నరసింహాగౌడ్ కుటుంబ సభ్యులు నందారం రమేష్ గౌడ్, శ్రీనుగౌడ్‌లు బీరంగూడ పోచమ్మ తల్లి అమ్మవారికి ప్రత్యేకంగా తయారు చేయించిన నాలుగు కిలోల వెండి చీరను అమ్మవారికి బహూకరించారు. ఈ సందర్భంగా అమ్మవారికి కుటుంబ సభ్యులతో కలిసి వైస్ చైర్మన్ నరసింహాగౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంప్రదాయానికి ప్రతీక బోనాల పండుగ అని తెలిపారు. ప్రతి సంవత్సరం పెద్దఎతునబోనాల పండుగ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్న సాంప్రదాయమని, ఈ సంవత్సరం కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారికి ప్రత్యేకంగా తయారు చేయించిన వెండి చీరను అందించడం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. ప్రజలు బోనాల మహోత్సవాలు జరుపుకొని అమ్మవారికి మొక్కులు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. అమ్మవారి కృప కటాక్షం మున్సిపల్ ప్రజలకు ఎళ్లవేళలా ఉండాలని కోరుకున్నట్లు చెప్పుకొచ్చారు.

## సెల్‌ఫోన్ పోయిన వెంటనే పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలి : సిపి అనురాధ

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

సెల్‌ఫోన్ పోతే ఆందోళన చెందాల్సిన అవసరం లేదని దొరికే అవకాశం ఎక్కువగా ఉందని సీపీ డా॥అనురాధ అన్నారు. సోమవారం ఆమె మాట్లాడుతూ సెల్‌ఫోన్ ఎక్కడైనా పడిపోయిన ఎవరైనా దొంగిలించుకుపోయినా వెంటనే సీఈఐఆర్ డాటా నమోదు చేస్తే ఫోన్ రికవరీ చేసే అవకాశం ఉంటుందన్నారు. గత ఏడాది ఏప్రిల్ నుంచి నేటి వరకు 978 సెల్‌ఫోన్లు సీఈఐఆర్ టెక్నాలజీ ద్వారా స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించడం జరిగిందన్నారు. పట్టణాల్లో, గ్రామాల్లో ఫోన్ దొంగతనం జరిగిన ఎక్కడైనా పడిపోయిన వెంటనే పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. సీఈఐఆర్‌పై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగతుందని సిపి అనురాధ తెలిపారు.

### రైతులను రాజులు చేయడమే
## రేవంత్‌రెడ్డి ప్రభుత్వ లక్ష్యం

**సొసైటీ చైర్మన్ బాన్సువాడ గోవర్ధన్‌రెడ్డి**

**కౌడిపల్లి, జూలై 29, ప్రభాతవార్త:**

రాష్ట్ర రైతులను రాజులు చేయడమే రేవంత్‌రెడ్డి ప్రభుత్వ ప్రథమ లక్ష్యమని మహమ్మద్‌నగర్ సొసైటీ చైర్మన్ బాన్సువాడ గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం డిసిసిబి బ్యాంక్‌లో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రూ. లక్షలోపు రైతు రుణాలను మాఫి పొందిన రైతులకు కొత్త రుణాలను చెక్కుల రూపంలో పంపిణి చేసే కార్యక్రమాన్నికి మండల పార్టీ అధ్య క్షుడు పట్లోరి శ్రీనివాస్‌రావు, మహమ్మద్‌నగర్ సొసైటీ చైర్మన్ బాన్సు వాడ గోవర్ధన్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర భంగా సొసైటీ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతు డిసిసిబిలో పంట రుణాలు పొందిన రైతులు మొత్తం 1159 మందికి గాను లక్ష లోపు రైతు రుణాలు తీసుకున్న 827 మంది రైతులకు గాను 502 మంది రైతులకు రుణ మాఫి రాగా వారికి కొత్త రుణాలను అందించడానికి బ్యాంక్ సిద్దంగా ఉందని ఆయన అన్నారు. రుణ మాఫీ పొందిన రైతులు తిరిగి కొత్త రుణాలు కావాలనుకొనే రైతులకు వెంటనే ఇవ్వాటం జరుగుతుందని ఆయన హామి ఇచ్చారు. బ్యాంక్ నుండి రుణాలు పొంది రుణాలు మాఫీకాని రైతులు అధైర్య పడవద్దని మిగుత రైతులకు త్వరలో రెండు, మూడవ దఫాలో మాపి వచ్చి తీరుతుందని ఆయన జోశ్యం చెప్పారు.

అనంతరం రుణమాఫి పొందిన రైతులకు కొత్త రుణాలను చెక్కుల రూపంలో రైతులకు చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, పార్టీ అధ్యక్షులు పట్లోరి శ్రీనివాస్‌రావు, డిసిసిబి బ్యాంక్ మేనేజర్ ప్రద్యుంరెడ్డి చేతుల మీదుగా లబ్దిదారులకు అందజేశారు. ఈ కార క్రమంలో వీరితోపాటు సొసైటీ వైస్ చైర్మన్ చిలుముల చిన్న చిన్నం రెడ్డి, సొసైటీ డైరెక్టర్లు రాయగిరి, గోల్లమల్లేశం, చింతల నర్సింలు, పోచయ్య, రమేష్ గుప్త, మల్లేశం, పర్వతాలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పంట పొలాలకు తక్షణమే నీళ్లు విడుదల చేయాలి

**వంటేరు ప్రతాప్‌రెడ్డి**



మాట్లాడుతున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

**గజ్వేల్ టౌన్, జూలై 29 (ప్రభాతవార్త):**

మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్టుల నుండి పంట పొలాలకు తక్షణమే నీటిని విడుదల చేయాలని బిఆర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం గజ్వేల్ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కెసిఆర్ ప్రభుత్వం హయాంలో రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి పంట పొలాలకు సాగునీరు అందించడానికి ప్రాజెక్టులను నిర్మించడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొండపోచమ్మ సాగర్, మల్లన్న సాగర్‌ల నుండి సంగారెడ్డి, రామాయంపేట, తుర్క పల్లి, జగదేవ్‌పూర్ కాలువలకు నీటిని విడుదల చేయడంలేదని అన్నారు. కాలువలకు నీటిని విడుదల చేయకపోతే మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు సారథ్యంలో రైతులు, బిఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులతో కలిసి రాజీవ్ రహదారిని, జాతీయ రహదారిని దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. రైతులు వరినాట్లు వేసి ఎదురుచూస్తున్నారని, దాదాపు వర్షాకాలం రెండు నెలలు పూర్తి అయ్యిందన్నారు. రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని తెలిపారు. కనీసం కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమకుట్టినట్లయినా లేదని, అబద్దపు మాటలతో అసత్య ప్రచారాలతో కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని విమర్శించారు. కొండపోచమ్మ, మల్లన్నసాగర్ ప్రాజెక్టుల నుండి నీటిని విడుదల చేయని పక్షంలో తామే స్వయంగా విడుదల చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, మాజీ ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ జకియొద్దీన్, మాజీ జెడ్‌పిటిసి పంగ మల్లేశం, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ పూడెం కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఖాజా విరాసత్‌అలీ, కౌన్సిలర్లు కిషన్‌రెడ్డి, అత్తెల్లి శ్రీనివాస్, గంగిశెట్టి రవీందర్, మర్కంటి కనకయ్య, కూరాకుల శ్రీనివాస్, అల్వాల బాలేష్, బొగ్గుల చందు, నాయకులు హైదర్‌పటేల్, పాల రమేష్‌గౌడ్, అహ్మద్, స్వామిచారి, ఉమర్ తదితరులు పాల్గొన్నారు.



రిలే నిరహార దీక్షలో పాల్గొన్న నాయకులు రైతులు

## 18వ రోజుకు చేరిన భూ నిర్వాసితుల రిలే నిరాహార దీక్షలు

**నర్సాపూర్, జూలై 29, ప్రభాతవార్త :** కొండ పోచమ్మ కాలువ మాకొద్దంటు కొన్ని రోజులుగా భూనిర్వాసిత రైతులు చేస్తున్న రిలే నిరహార దీక్షలు సోమవారంతో 18వ రోజుకు చేరింది. రైతుల నిరహార దీక్షలకు సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.మల్లేషం, నర్సాపూర్ కార్యదర్శి కదారి నాగ రాజు, లోక్‌సత్తా నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మిర్యాల చంద్ర శేఖర్, రైతు రక్షణ సమితి జిల్లా గౌరవ అధ్యక్షుడు అక్కమొల్ల మైసయ్య యాదవ్‌లు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మలేషం మాట్లాడుతూ కొండ పోచమ్మ కాలువ నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులు కాలువ మాకొద్దు అంటూ 18 రోజులుగా రిలే నిరహాక దీక్షలు చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోకపోవడం చాలా దారుణమన్నారు. ప్రస్తుతం భూముల ధరలు అధికంగా ఉన్నందున ఈ భూములకు మార్కెట్ విలువను పెంచి అధికంగా నష్టపరిహారం నిర్ణయించి భూనిర్వాసిత రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్దఎత్తున ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. లోక్‌సత్తా ఇన్‌చార్జి మిర్యాల చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా కాలువ నిర్మాణానికి భూములు సేకరించడం అన్యాయమన్నారు. భూములు కోల్పోతున్న భూనిర్వాసిత రైతుల న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలన్నారు. గ్రామాల్లో గ్రామ సభలను నిర్వహించి రైతుల అభిప్రాయంతో భూసేకరణ చేయాలన్నారు. ప్రభుత్వం వెంటను రైతులకు న్యాయం చేయాలన్నారు. లేనిపక్షంలో అఖిల పక్షం ఆధ్వర్యంలో రైతుల పక్షాన నిలబడి పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చెన్నాపూర్, బ్రాహ్మణపల్లి, చిన్నచింతకుంట గ్రామాలకు చెందిన రైతులు ఈ దీక్షలో కూర్చున్నారు. దీక్షా కార్యక్రమంలో రైతులు నర్సింహారెడ్డి, రమేశ్‌గౌడ్, అంజాగౌడ్, నారాయణ, రామ కిషన్, రాజమౌళి, ప్రేమ్‌చరణ్, వజ్జె తుక్కయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ ఉపకులాలను మోసం చేసిన బిజెపి

**ఆగస్టు 6న జంతర్‌మంతర్ వద్ద ధర్నా... వంగపల్లి దీక్ష**



కరపత్రాన్ని విడుదల చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

**రామాయంపేట, జూలై 29, ప్రభాతవార్త :**

మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ రామాయంపేట మండల అధ్యక్షులు మద్దూరి రాజేందర్ ఆధ్వర్యంలో 6వ తేదీన చలో ఢిల్లీ కరపత్రాఇన్న విడుదల చేయడం జరిగింది. దీనిక ముఖ్య అతిథిగా మెదక్ జిల్లా అధ్యక్షులు గరుగుల శ్రీనివాస్ మాదిగ హాజరై మాట్లాడుతూ ఇప్పుడు జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి మాదిగ, మాదిగ ఉప కులాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ గురించి పోరాటం చేస్తున్న కేంద్ర ప్రభుత్వాలు మోసం చేస్తూనే ఉన్నాయి. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 100 రోజుల్లో ఏబిసిడి వర్గీకరణ చేస్తామని హామి ఇచ్చి మాదిగలను మోసం చేసిన చరిత్ర బిజెపిది. ఏబిసిడీ వర్గీకరణ బిల్లును అన్ని రాజకీయ పార్టీలు ఒప్పుకున్న, మద్దతు తెలిపిన వర్గీకరణ అంశంపై మోసం చేస్తూనే ఉన్నారు. ఈ ఎన్నికల్లో ప్రధాని మోడి హైదరాబాద్ వచ్చి ఒక సభలో ఏబిసిడి వర్గీకరణ నేను దీనికి కట్టుబడి ఉన్నాను, ఒక కమిటీ వేస్తాను అని మాదిగలను మోసం చేసి వెళ్లిపోయాడు. ఆ సమస్య అలాగే ఉన్నది. ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న రామ మందిరం కావచ్చు ముస్లింలకు సంబంధించి త్రిపుల్ తలాక్ కావచ్చు, జమ్ము కాశ్మీర్ విషయం కావచ్చు సున్నితంగా పరిష్కరించారు కానీ ఎస్సీ వర్గీకరణ విషయంపై ఇంకా మోసం చేస్తూనే ఉన్నారు. ఇప్పటికైనా మాదిగ, మాదిగ ఉపకులాల మనోభావాలు దెబ్బతినకుండా వారికి రావలసిన రిజర్వేషన్ల ఫలాలు అందాలంటే పార్లమెర్‌లో చట్టబద్ధత చేసి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పుడు జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లోనే ఏబిసిడి వర్గీకరణ బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. వచ్చే ఆగస్టు 6వ తేదీన తెలంగాణ రాష్ట్ర ఎమ్మార్పీఎస్ టీఎస్ అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో దీక్ష ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద వేలాది మాదిగల సమక్షంలో జరుగుతుంది. ఈ కార్యక్రమానికి మెదక్ జిల్లాలో ఉన్న మాదిగలు, ఉపకులాలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మండల అధ్యక్షులు కాట్రాల నాగరాజు, రామాయంపేట అధ్యక్షులు మాద్దూరి రాజేందర్, చామంతి ప్రశాంత్, తుడుం బాబు, తుడుం సిద్ధరాములు, నటరాజు పాల్గొన్నారు.

## ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న రాజు**



పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

**హుస్నాబాద్‌రూరల్/అక్కన్నపేట, జూలై 29,ప్రభాతవార్త :** పలు సామాజిక సమస్యల పరిష్కారం కోసం మాల మహానాడు ఆధ్వర్యంలో ఆగస్టు 7,8,9వ తేదీలలో ఢిల్లీలోని పార్లమెంట్ స్ట్రీట్‌లో సామాజిక చైతన్యదీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఈకార్యక్రమానికి మాలలు, దళిత, గిరిజనులు పెద్దఎత్తున హాజరు కావాలని మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న రాజు పిలుపునిచ్చారు. సోమవారం హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాతో పాటు అక్కన్నపేట మండలంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఇందుకు సంబందించి వాల్ పోస్టర్ (హలో మాల చలో ఢిల్లీ అనే వాల్ పోస్టర్) విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు బూరుగు కిష్టస్వామి, మండల కార్యదర్శి బండెల హరీష్, నాయకులు బాలయ్య, రమేష్, జాల శ్రీనివాస్, సంపత్, బాలు, బీక్యానాయక్, సారయ్య, కుల పెద్దలు వెన్న వె ంకటరాజయ్య, హనుమంతు, మాజీ సర్పంచ్ బత్తుల మల్లయ్య, రాజు, రాజయ్య, ప్రవీణ్, సారయ్య, రాజయ్య, రామస్వామి, రామచంద్రం, ఎండి సలీం పాల్గొన్నారు.



మెడల్స్ సాధించిన విద్యార్థులు

## జాతీయస్థాయి తైక్వాండో పోటీలకు సిద్దిపేట విద్యార్థులు

**సిద్దిపట ప్రభాతవార్త ప్రతినిధి**

జాతీయస్థాయి తైక్వాండో పోటీలకు సిద్దిపేట విద్యార్థులు ఎంపికయ్యారు. శని, ఆదివారాల్లో హైదరాబాద్‌లోని కోట్ల విజయ్‌భాస్కర్‌రెడ్డి ఇండోర్‌స్టేడియంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఇంటర్ డిస్ట్రిక్ తైక్వాండో ఛాపియంన్‌షిప్‌లో సిద్దిపేట జిల్లా విద్యార్థులు ఉత్తమప్రదర్శన కనబరిచి పథకాలు సాధించారు. క్యాడెట్ విభాగంలో ఎం.విజయ్, శ్రీనరసింహాలు గోల్డ్‌మెడల్, బిందు సిల్వర్, ఆహ్లాదిక, సుదాన్స్ బ్రాండ్ మేజర్ సాదించారు. గోల్డ్ మెడల్ సాధించిన విజయ్, నరసింహాలు ఆగస్టు 1నుండి 4వరకు విజయవాడలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరి ఎంపిక పట్ల రాష్ట్ర తైక్వాండో అధ్యక్షులు సతీష్, గౌరవ అధ్యక్షులు వేలేటి రాధాకృష్ణశర్మ, జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ రామ్‌మోహన్‌తో పాటు రాచకొండ శ్రీనివాస్‌లు హర్షం వ్యక్తం చేశారు.

## విఆర్ఎల వారసులకు ఉద్యోగాలు కల్పించాలి

**సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి**

ప్రభుత్వం విఆర్ఎల వారసులకు ఉద్యోగాలు కల్పించాలని వారసత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు రాజలింగం డిమాండ్ చేశారు. సోమ వారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ జివో నెం 81,85 ప్రకారం 61 సంవత్సరాలు నిండిన విఆర్ఎలు 3797 మంది వారసులు ప్రభుత్వం ఉద్యోగాల నియామకాల పట్ల వెంటనే చర్చించాలన్నారు. తమకు ప్రభుత్వం ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిందని హామీ ఇచ్చి సంవత్సరం దగ్గరకు వస్తున్న ఇచ్చినహామీ అమలుచేయడం లేదన్నారు. వారికి ఉద్యోగాలు కల్పించి వారి కుటుంబాల్లో వెలుగులు నింపి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని మండలాలకు చెందిన విఆర్ఎలతోపాటు వెంకటస్వామి, సత్యం, మహేష్, ఆసిఫ్, సంతోష్, బాల్‌రాజు, సుందర్ పాల్గొన్నారు.

## నేడు రైతులకు రుణమాఫీ

**కొల్చారం, జూలై 29 ప్రభాతవార్త:** నేడు (మంగళవారం) రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీ నుంచి 1,50,000లోపు రుణం ఉన్న రైతులకు రుణమాఫీ చేసే కార్యక్రమం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగులగారి మల్లేశంగౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి కాంగ్రెస్ నాయకులు మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఛలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలి

**సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి రవికుమార్**

**హుస్నాబాద్, జూలై 29, ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నేడు(మంగళవారం) నిర్వహించనున్న చలో హైదరాబాద్ కార్యక్రమానికి కార్మికులు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి రవికుమార్ పిలుపునిచ్చారు. సోమవారం పంచాయతీ వర్కర్స్ యూనియన్ హుస్నాబాద్ మండల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన రవికుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వర్కర్స్ యూనియన్ నాయకులు సంపత్, మహేందర్, సదానందం, శ్రీనివాస్, సమ్మయ్య, అజయ్, వెంకటయ్య పాల్గొన్నారు.

## బిసి డిక్లరేషన్ అమలు చేయాలి

**బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కొంకటి నవీన్‌గౌడ్**

**సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన మేరకు బిసి డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలని బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొంకటి నవీన్‌గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ హర్యానా, తమిళనాడు వంటి రాష్ట్రాలలో జనాభా తమాషా ప్రకారం 60 నుండి 70 శాతం వరకు రిజర్వేషన్లు అందుతున్నాయని, తెలంగాణ రాష్ట్రంలో బిసిలు రిజర్వేషన్లకు దూరంగా ఉండాల్సిన పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర బడ్జెట్‌లో సైతం బిసిలకు అధిక బడ్జెట్ కేటాయించకుండా మోసం చేసిందని మండిపడ్డారు. బడ్జెట్‌ను సవరించి బిసిలకు అధిక నిధులు కేటాయించడంతో పాటు ప్రభుత్వం వెంటనే బిసి డిక్లరేషన్ అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనిల్‌కుమార్, సాయికుమార్, పవన్, భార్గవ్, ప్రభు, నరేందర్, వెంకటేష్, సంతోష్‌గణేష్, అరుణ్, చంద్రబాబు, స్వామి పాల్గొన్నారు.

## నేడు సామాజిక తనిఖీ తుది నివేదక అందజేత

**కొల్చారం, జూలై 29 ప్రభాతవార్త:** నేడు (మంగళవారం) ఉదయం 10 గంటలకు కొల్చారంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 14 విడత సామాజిక తనిఖీ తుది నివేదక సమర్పించుటకు ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండల ఇన్‌ఛార్జి ఎంపీడీవో కృష్ణవేణి, ఏపీవో మైపాల్‌రెడ్డిలు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కొల్చారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో 01-04-2023 నుండి 31-03-2024 వరకు జరిగిన ఉపాధి హామీ పనులపై ఈ నెల 23 నుండి 29వ తేదీ వరకు సామాజిక తనిఖీ, ప్రత్యేక బృందాల ద్వారా నిర్వహించడం జరిగిందని తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తే సహించేదిలేదు

**పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు**

**కౌడిపల్లి, జూలై 29, ప్రభాతవార్త:**

మాట ఇచ్చి మడమ తిప్పని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామిలను ఒక ప్రణాళిక బద్దంగా గడిచిన ఏడునెలల పాలనలో ఒక్కొక్కటిగా నేరవేస్తూ ప్రజలు మెచ్చే పాలన కొనసాగిస్తున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై, కాంగ్రెస్ పార్టీపైన బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకోమని, మీరు చేసిన అవినీతిని ప్రజల ముందుంచి ఛీ అనిపించి తీరుతాం ఖబర్దార్ అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోరి శ్రీనివాస్‌రావు హెచ్చరించారు. సోమవారం పార్టీ మండల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం నుండి బిజెపి ఎంపిలుగా 8 మంది ఉండి కూడా కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి ఒరిగింది ఏమి లేదని ఆయన ఎద్దేవ చేశారు. కనీసం బడ్జెట్ సమావేశంలో రాష్ట్రానికి నిధులు తీసుకురాకపోగా కేవలం ఉత్సవ విగ్రహాలుగా ఉండిపోయారని ఆయన దుయ్యబట్టారు. కేంద్రంలో మూడవసారి పాలన పగ్గాలు చేపట్టిన మోడీ ప్రభుత్వం ఇప్పటికి మన దేశ నల్ల డబ్బు వెనుకకు తీసుకురాకపోగా, దేశాని దివాల దిశగా నడిపించటానికిగాను నేడు ఆదాని, అంబానీ చేతుల్లో పెట్టిన ఘనత మన మోడీది అని ఆయన హేళన చేశారు. ప్రక్క దేశాల్లో పెట్రోల్, డిజిల్, నిత్యావసర సరకుల ధరలో నియంత్రణలో ఉంటే, మన దేశంలో రోజురోజుకు పెరిగి సామాన్య మానవుని నడ్డి విరుచుతుందని ఆయన తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి ఎంతో సాహసోపేతమైన నిర్ణయంతో మూడు దఫాలుగా రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పినట్లే, నేడు మొదటి విడుతగా రూ. లక్ష లోపు రుణాలు ఉన్న రైతులకు మాఫి చేసిన విషయం విధితమే అని ఆయన అన్నారు. ఈనెల చివరి తేదీ కల్ల రూ. లక్షన్నరలోపు రుణాలు తీసుకున్న రైతులకు తీపి కబురు ఇచ్చి, వారి కళ్లల్లో ఆనందం నింపబోతున్న మహానుభావులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని ఆయన కితాబిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పేరుతో పుట్టుకొచ్చిన టిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసుకున్న తర్వాత 10 ఏళ్ల పాలన చేసి కమీషన్ల కాకతీయ, భగీరథలతోపాటు రైతులకు కోటిఏకరాలకు సాగు నీరందించి తీరుతానని గొప్పలు చేపి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో కేసీఆర్ కుటుంబీకులు కొల్లుదండుకున్నారని ఆయన ఆరోపించారు. పైగా నాసిరకంగా కాళేశ్వర ప్రాజెక్టు నిర్మాణం చేయడంతో కాంగ్రెస్ పార్టీ తెలంగాణరాష్ట్ర కోట్లలో అప్పుల ఊబిలో ఉన్న రైతుల మేలు కోసం కోట్లు ఖర్చుచేసి మరమ్మతులు చేప్పటిన విషయం ప్రజలు గమనిస్తున్నట్లు ఆయన గుర్తు చేశారు. పైగా కేంద్రం నుండి గృహనిర్మానంకు నిధులు ఇస్తామని కేంద్రం చెప్పిన బిఆర్ఎస్ పార్టీ పేద కుటుంబాలకు నిలువ నీడ లేకుండా ఉన్న కాస్తా గుడిసేలను పీకేయించిన ఘనత బిఆర్ఎస్‌దేనని ఆయన దుయ్యాబట్టారు. ఆగస్టు చివరి కల్లా రూ. 2 లక్షల రుణమాపి చేసి దేశ చరిత్రలో రేవంత్‌రెడ్డి పాలన లిఖించబతుందని ఆయన తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యాధిక స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచి తీరుతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాల్లో కాంగ్రెస్‌పార్టీపై బిజపి, బిఆర్ఎస్‌లకు చెందిన కొంత మంది ఏలాంటి రాజకీయ అనుభావాలు లేని వారు పార్టీపై దుంపెట్టి పోయడానికి అసత్య ఆరోపణలు చేస్తునా న్నరని, అలాంటి వారిని ఇక నుండి విడిచిపెట్టే ప్రసక్తే లేదని ఆయన గట్టిగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఈయన తోపాటు డిసిసిబి డైరెక్టర్, మహమ్మద్ నగర్ సొసైటీ చైర్మెన్ బాన్సువాడ గోవర్ధన్‌రెడ్డి, వైస్ చైర్మెన్ చిలుముల చిన్న చిన్నంరెడ్డి, పార్టీ ఉపాధ్యక్షులు రఘు, జిల్లా పిసిసి కార్యవర్గ ప్రధాన కార్యదర్శి సయ్యద్ పాషా, సినియర్ నాయకులు మొల్ల పాషా, ప్రమీణ్‌కుమార్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, వెంకట్ రెడ్డి, రాయగిరి, మల్లేశం, రాములు, నర్సింలు, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.


డాక్టర్ శేషు పద్మారావు దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

## డాక్టర్ శేషును సన్మానించిన బ్రాహ్మణ సేవ సంఘం

**జహీరాబాద్, జూలై 29, ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో 2 దశాబ్దాలుగా డాక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ శేషు పద్మారావు బదిలీ సందర్భంగా ఆసుపత్రిలో బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో సోమవారం వీడ్కోలు సభను నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శేషు పద్మారావు దంపతులను శాలువాలతో సత్కరించి ఘనంగా వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో సమాజం సంఘం అధ్యక్షులు సురేష్ జోషి, జహీరాబాద్ అధ్యక్షులు రాజ్‌కుమార్ దేశ్‌పాండే, ప్రధానకార్యదర్శి బాల చందర్ జోషి, మహిళా అధ్యక్షురాలు సరితాశేషగిరిరావు, రాఘవేంద్ర కులకర్ణి, మురళి ఐయర్, గాయత్రి ఐయేర్, కవిత జోషి, శ్రీహరి జోషి పాల్గొన్నారు.

## హత్నూరలో ఎంఆర్‌పిఎస్ జెండావిష్కరణ


హత్నూరలో జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

**హత్నూర, జూలై 29, ప్రభాతవార్త:** ఎంఆర్‌పిఎస్ 30వ వార్షికోత్స వాన్ని పురస్కరించుకొని ఆదివారం హత్నూర మండలంలోని హత్నూర, నవాబుపేట గ్రామాలలో జెండా ఆవిష్కరణలు చేసినట్లు ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు మైసగల్ల బచ్చేంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఆర్‌పిఎస్ మాదిగల హక్కుల కోసం అంకిత భావంతో పోరాడుతుందన్నారు. మూడు దశాబ్దాలలో చేపట్టిన ఉద్యమాల గురించి, సాధించిన విజయాల గురించి వివరించారు. కార్యమ్రంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు జి.ప్రసాద్, ఎం.రాజు, డి.మహేష్, కె.శ్రీకాంత్, దుర్గాదాసు, ఎన్.మొగులయ్య, గంగయ్య, ఎల్లయ్య, అంజయ్య, రాజు, నర్సింలు పాల్గొన్నారు.

## బిజెపి బలోపేతానికి కృషి : సాయిరెడ్డి రాంరెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి నాయకులు

**మర్కుక్, జూలై 29 (ప్రభాతవార్త):** బిజెపి మండల కార్యవర్గ సమావేశాన్ని సోమవారం మర్కుక్‌లోని ఆ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు సాయిరెడ్డి రాంరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు సింగం సత్తయ్య, కానుకంటి శ్రీనివాస్, సాయిరెడ్డి రాంరెడ్డిలు మాట్లాడుతూ బిజెపి బలోపేతానికి ప్రతి ఒక్క బిజెపి కార్యకర్త కృషి చేయాలని అన్నారు. పేదలకు అండగా బిజెపి నిలుస్తుందని, కేంద్రంలో బిజెపి మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత నరేంద్రమోడి సారధ్యంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చే విధంగా పరిపాలన కొనసాగిస్తున్నారని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలు మర్చి పోయిందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ జయ కేతనం ఎగురవేయడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కుడిక్యాల రాములు, రమేష్‌గుప్త, రాజేందర్‌సింగ్, తాడూరి మహేష్‌గౌడ్, తిరుపతిరెడ్డి, పాండుసింగ్, మధు, మోర్సు కిషోర్‌రెడ్డి, నర్సింలు, చంద్రం, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విరూపాక్ష పరిశ్రమ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి
### సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యుడు రాజయ్య


విరూపాక్ష పరిశ్రమను సందర్శించిన సిఐటియూ బృందం

**పటాన్‌చెరు, జూలై 29, ప్రభాతవార్త:** పాష మైలారంలోని వీరుపాక్ష పరిశ్రమలో శనివారం ప్రమాదం జరిగి ముగ్గురు కార్మికులు గాయపడిన సంఘటనలో యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సిఐటియూ రాష్ట్ర కమిటీ సభ్యులు కె.రాజయ్య డిమాండ్ చేశారు. సోమవారం మండలం లోని పాశమైలారం పారిశ్రామికవాడలోగల వీరూపాక్ష ఘటన స్థలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ పరిశ్రమ యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని, ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే గాయపడిన కార్మికులకు వైద్య సౌకర్యం అందించి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. విరూపాక్ష పరిశ్రమలో ప్రమాదం జరగకుండా తగిన చర్యలు తీసుకోవడంలో యజమాన్యం విఫలమైందని యజమాన్యంపై చర్యలు తీసుకోవడంతో పాటు, గాయపడిన కార్మికులకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో ఆందోళన చేస్తామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ నాయకులు శాంతకుమార్, జైపాల్, రాజశేఖర్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం అధ్యక్షుడికి సన్మానం

**గజ్వేల్ టౌన్, జులై 29 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ పద్మశాలి సంఘం నూతన అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన దేవులపల్లి రాజారాంను సోమవారం అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జకియొద్దీన్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, కౌన్సిలర్లు, బిఆర్ఎస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.


రాజారాంను సన్మానిస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఎన్‌సి.రాజమౌళి

# విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలి

### టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు అశోక్‌కుమార్

**సంగారెడ్డి టౌన్, జూలై 29, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యా రంగానికి 20శాతం నిధులు కేటాయించాలని జిల్లా విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఐబి అమర వీరుల స్థూపం వద్ద సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వై.అశోక్‌కుమార్ మాట్లాడుతూ దేశంలోని 36 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను పరిశీలిస్తే తెలంగాణ రాష్ట్రం విద్యారంగంలో 35వ స్థానానికి దిగజారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి బడ్జెట్‌లో కేటాయించిన నిధుల తీవ్ర నిరాశకు గురిచేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 2లక్షల 91వేల 159 కోట్లతో ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో విద్యకు కేవలం 21292 కోట్లు కేటాయించడం దారుణంగా ఉందని దుయ్యబట్టారు. కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనుముల రాంచందర్, రాష్ట్ర కౌన్సిలర్లు లక్ష్మయ్య యాదవ్, సంజీవయ్య, సోమశేఖర్, పి భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షులు నాసర్‌పటేల్, విజయ్ భాస్కర్, జిల్లా కార్యదర్శి అశోక్‌కుమార్, ఆడిట్ కమిటీ కన్వీనర్ జగన్నాథం, సోషల్ మీడియా కమిటి సభ్యులు సాయిలుచారీ, కంది, రాయికోడ్ ప్రధాన కార్యదర్శులు సిద్దేశ్వర్, నర్సింలు, నాగేశ్వర్‌సాయిలు, పిడియస్‌యు జిల్లా అధ్యక్షులు సురేష్, కార్యదర్శి సందీప్, ఎపిఎటిఎ రాష్ట్ర కార్యదర్శి మోహినోద్దిన్ ఫోరం ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర, సహాయకార్యదర్శి శ్రీకాంత్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దుర్గా ప్రసాద్, ఉపాధ్యాయులు ఆరేట్ల రాధ, వీరమణి, రాములు పాల్గొన్నారు.



సంగారెడ్డిలో నిరసన వ్యక్తం చేస్తున్న తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటి బాధ్యులు

# నర్సాపూర్‌లో ఘనంగా బోనాల ఉత్సవాలు


నల్లపోచమ్మ తల్లిని దర్శించుకున్న కాంగ్రెస్ నాయకులు తదితరులు


దుర్గమ్మతల్లిని దర్శించుకున్న మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ తదితరులు

**నర్సాపూర్, జూలై 29, ప్రభాతవార్త :** నర్సాపర్ పట్టణంలో ఆది, సోమవారాలు రెండు రోజుల పాటు బోనాల ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఈమేరకు ఈ బోనాల ఉత్సవాలకు మున్సిఫల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్ అధ్వర్యంలో సిబ్బంది తో అన్ని ఏర్పాట్లను చేయడం జరిగింది. ఈమేరకు సోమవారం రెండవ రోజు నర్సాపూర్‌పట్టణంలోని భూలక్షమ్మ, శ్రీ దుర్గమ్మ, శ్రీ నల్లపోచమ్మ ఆలయాల్లో మున్సిఫల్ చైర్మన్ అశోక్‌గౌడ్ అధ్వర్యంలో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు.ప్రజలందరిని సుఖ సంతోషాలతో, పాడి పంటలతోసుభిక్షంగా ఉంచాలని ఆయన అమ్మవార్లను వేడుకున్నారు. అనంతరం శ్రీ నల్లపోచమ్మ ఆలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలుచేశారు. ఈ పూజల్లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అద్యక్షులు ఆంజనేయులుగౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి, రాష్ట్ర నాయకులు రవిందర్‌రెడ్డి, సుహాసినిరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ రాజుయాదవ్, మాజీ ఎంపిటీసి మల్లేష్‌యాదవ్, శ్రీనివాస్‌గుప్త, గుర్రాల మల్లేషం, డి.ఆంజనేయులుగౌడ్, రాదాకృష్ణాగౌడ్, రెడ్డిపల్లి అశోక్‌గౌడ్, శ్రీశైలంయాదవ్, ఎద్దు మల్లేష్‌యాదవ్, లలితనర్సింగ్‌నాయక్, వినోద తదితరులు పాల్గొన్నారు. అదేవిదంగా నర్సాపూర్‌లోని శ్రీ నల్లపోచమ్మ ఆలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీయాదవ్, బిజెపి ఓబిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేశ్‌యాదవ్, కౌన్సిలర్ లతరమేశ్‌యాదవ్. బచ్చేష్‌యాదవ్, గోడ రాజెందర్ తదితరుల అమ్మవారిని దర్శించుకొని శ్రీనల్లపోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ మేరకు పట్టణ ప్రజలు అమ్మవార్లకు బోనాలను సమర్పించి ఒడిబియ్యాన్ని నింపారు. ఈ బోనాల ఉత్సవాలకు హాజరైన నాయకులకు మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ శాలూవాలతో సత్కరించారు. ఈ మేరకు నర్సాపూర్‌లో బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి.



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పిఆర్‌టియు సంఘ సభ్యులు తదితరులు

## బదిలీ అయిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**నర్సాపూర్, జూలై 29, ప్రభాతవార్త :** ఉపాధ్యాయులు సేవలు అందించడంలో ముందుండాలని మండల విధ్యాధికారి బచ్యానాయక్ అన్నారు. పిఆర్‌టియు టిఎస్ నర్సాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో పదోన్నతులు పొందిన ఉపాధ్యాయలకు అభినందన సభ ఏర్పాటు చేశారు. అభినందనసభకు ముఖ్య అతిథిగా మండల విధ్యాధికారి బుచ్యానాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదోన్నతుల పొంది బదిలీ అయిన చోట్ల విద్యార్థులకు మంచి సేవలుఅందించాలన్నారు. కాగా బదిలీ అయిన ఉపాధ్యాయులకు ఇటువంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. రాబోయే పదన్నతుల పొందిన ఉపాద్యాయులు సంఘ బాధ్యులు లక్ష్మీ నారాయణ, చందర్, చెన్నా, సత్యనారాయణ, సునీత, సత్యవతి, పెంటయ్య, సబిత, కవిత, సునీత, శ్రీకాంత్‌గౌడ్, రాజిరెడ్డి, శేఖర్, హేమలత, రేగన్ నాయుడులను నర్సాపూర్ పిఆర్‌టియు తరపున రాష్ట్ర పిఆర్‌టియు పక్షాన శాలూవాలతో సన్మానించారు. ఈకార్యక్రమంలోపిఆర్‌టియు రాష్ట్ర అసోసియెట్ అధ్యక్షులు రామచంద్రారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మల్లయ్య, కెజిబివి రాష్ట్ర నాయకురాలు స్వరూపరాణి, జిల్లా కార్యదర్శులు వీరేశ్. ప్రసన్నకుమార్, లాలు, సత్యనారాయణ, జేత్య, రమేశ్,మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు లక్ష్మినారాయణ, సామ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలతో మనిషి పతనం

**షాబాద్, జూలై 28, ప్రభాతవార్త :** మత్తు పదార్థాలు, మా దకద్రవ్యాలు వాడకంతో మనిషి జీవితం పతనమవుతుం దని హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ నేషనల్ ప్రెసిడెంట్ జాకీర్ షరీఫ్ అన్నారు. మాదకద్రవ్యాల వినియోగం, వాటి అనర్థాలపై నగరంలో సోమవారం సెమినార్ నిర్వహించారు. ఈసెమినా ర్‌కు ముఖ్యఅతిథిగా పంజాబ్‌కు చెందిన షాహిమాం మహ్మద్ ఉస్మాన్ లూథియాని, అలాగే షాబాద్ నుండి సెమినా ర్‌లో పాల్గొన్న జాకీర్ షరీఫ్ మాట్లాడుతూ....మత్త పదార్థాలు మని షి జీవితాన్ని నాశనం చేయడంతో పాటు వారి కుటుంబా లు సైతం ఆగమవుతాయన్నారు. మాదక ద్రవ్యాలు, మత్తుప దర్థా లు వాడని దేశంగా భారతదేశాన్ని తీసుకువద్దామని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా దేశ అభివృద్ధి కోసం పాటుపడాలన్నారు.

## ఆవులపై కుక్కల దాడి

**మేడ్చల్, జూలై 29. ప్రభాతవార్త :** గుండ్లపోచంపల్లి మున్సి పాలిటీలో ఆవులపై కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయప ర్చాయి. గుండ్లపోచంపల్లి గ్రామంలోని నరేందర్‌రెడ్డికి చెందిన ఆవు, లేగ దూడ మేతకు వెళ్లగా అక్కడ కుక్కలు మూకు మ్మడిగా వాటిపై దాడి చేశాయి. ఈ దాడిలో ఆవు, లేగ దూడ చెవులు, మెడపై గాయాలయ్యాయి. కాగా ఆరు రోజుల క్రితం మున్సిపల్ పరిధిలోని ఓ పసి బాలుడిపై కుక్కలు దాడి చేసి గాయపర్చగా ఆ చిన్నారుడు ఆస్పత్రిలో చికిత్స పొందుతు న్నాడు. ఆ ఘటనతోనె స్థానికులు భయంతో ఉండగా ఆవులపై కుక్కలు దాడి చేసిన సంఘటనతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. కుక్కల నియంత్రణకు అధికారులు, ప్రజా ప్రతినిధులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందని, ప్రజలు, పశువుల ప్రాణాలకు కుక్కలతో ముప్పు ఉన్నా నిమ్మకు నీరెత్తినట్లు ఉండటం సమంజసం కాదని పలు వురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుక్కల నివారణకు వెంటనే చర్యలు తీసుకోవాలని మున్సిపల్ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి
### నలుగురికి తీవ్రగాయాలు

**శామీర్‌పేట, జూలై 29, ప్రభాతవార్త**

తుర్కపల్లి గ్రామ శివారు అచ్చాయిపల్లి చెక్‌పోస్టు చేరువలో రాజీవ్‌రహదారిన జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరరు మృ తిచెందగా, మరో నలుగురికి తీవ్రగాయాలు అయినట్లు పోలీసు లు పేర్కొన్నారు. సోమవారం ఉదయం 8గంటల సమయంలో శామీర్‌పేట మండలం తుర్కపల్లి గ్రామ శివారులో రాజీవ్‌ర హదారిన రోడ్డు ప్రమాదం జరిగింది. కారు చెట్టును ఢీకొ నటంతో కారు నడుపుతున్న వ్యక్తి మృతిచెందగ, మరో నలు గురికి తీవ్రగాయాలు అయ్యాయి. తుర్కపల్లి జీనోమ్‌వ్యాలీ పోలీసుల కథనం ప్రకారం నగరంలోని ఆర్‌సి పురంకు చెందిన రాజేశ్వర్‌రావు తన కుటుంబ సభ్యులతో కలిసి కొమురవెల్లి దేవాలయంకు వెళ్లి తిరిగి వస్తుండగ సోమవారం ఉదయం తుర్కపల్లి శివారు అచ్చాయిపల్లి చెక్‌పోస్టు దాటిన తరువాత రాజీవ్‌రహదారిన పక్కన ఉన్న చెట్టును ఆ కారు ఢీకొన్నట్లు తెలిపారు. దీంతో ఆ కారులో ఉన్న రాజేశ్వర్‌రావు (కారునడు పుతున్న), అతని భార్య విజయ, కుమారుడు ప్రవీణ్, కూతు రు ప్రవలిక, అల్లుడు ప్రవీణ్‌కు బలమైన గాయాలు అయినట్లు పోలీసులు తెలిపారు. అయితే తీవ్రగాయాలుకు గురైన ఐదు గురిని ఓజోన్ హాస్పిటల్‌కు చికిత్స నిమిత్తం తరలించగ కారు నడుపుతున్న రాజేశ్వర్‌రావు హాస్పిటల్‌కు చేరేలోపే మృతిచెం దినట్లు తెలిపారు. మిగతా నలుగురు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. తుర్కపల్లి జీనోమ్‌వ్యాలీ పోలీ సులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# రైతులకు అందుబాటులో శ్రీగంధం మొక్కలు

### అటవీ కళాశాల కేర్స్ సొసైటీ ద్వారా పెంపకం

**ములుగు, జూలై 29 (ప్రభాతవార్త):** మండల కేంద్రంలోని ఫారెస్ట్ కళాశాల, రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో సెంటర్ ఫర్ ఆగ్రో ఫారెస్ట్రీ రీసెర్చ్ అండ్ ఎక్స్‌టెన్షన్ సర్వీసెస్ (కేర్స్) సొసైటీ వారు లక్షా 75 వేల నాణ్యమైన శ్రీగంధపు మొక్కలను నర్సరీలో పెంచుతున్నామని కేర్స్ సొసైటీ జనరల్ సెక్రటరీ, సహాయ ఆచార్యులు డాక్టర్ మిలకురి చిరంజీవరెడ్డి తెలిపారు. ప్రస్తుతం సుమారు పది నెలల వయసున్న ఈ మొక్కలు రైతులకు విక్రయానికి అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ విలువైన మొక్కలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా తోటల పెంపకం, ఆగ్రో ఫారెస్ట్రీని అభ్యసిస్తున్న రైతుల ప్రయత్నాలకు ఇనిస్టిట్యూట్ మద్దతునిస్తుందన్నారు. ఇది పర్యావరణ పరిరక్షణకు, గంధపు చెక్క పరిశ్రమ వృద్ధికి సహకారం అందిస్తుందని వివరించారు. శ్రీగంధం హార్ట్‌వుడ్ ప్రస్తుత ధర కిలో గ్రాముకు సగటున రూ.6వేలు, ఒక ఎకరానికి సగటున 5వేల కిలోల దిగుబడి అంచనాతో 15-20 సంవత్సరాల తర్వాత దాదాపు రూ.3 కోట్ల ఆదాయం పొంద వచ్చని ఆయన అన్నారు.

గంధానికి ప్రపంచ వ్యాప్తంగా విపరీతమైన డిమాండ్ ఉందని, పరిమళ ద్రవ్యాలు, సౌందర్య సాధనాలు, ఫార్మా స్యూటికల్ పరిశ్రమలో ఉపయోగిస్తున్నారని తెలిపారు. శ్రీగంధపు మొక్కలు, సాగు సూచనలకు మరియు తోటల పెంపకంలో మెళకువల కోసం ఫోన్ నెం. 7330969580లో సంప్రదించాలని తెలిపారు.


నర్సరీలో సిద్ధంగా ఉన్న శ్రీగంధం మొక్కలు


కంగ్టిలో వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్ఐ విజయ్‌కుమార్ తదితరులు

## కంగ్టిలో వాహనాల తనిఖీ

**కంగ్టి, జూలై 29 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో సోమవారం ఎస్ఐ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీచేశారు. తనిఖీలో అనుమతి లేని ఎనిమిది ద్విచక్ర వాహనాలను సీజ్ చేశామని ఈ సందర్భంగా ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపారు. ప్రతి వాహనదారుడు లైసెన్సులు కలిగి ఉండాలని, చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని సూచించారు. అలాగే హెల్మెట్ ధరించి వాహనాలు నడిపించాలని చెప్పారు. పిల్లలకు వాహనాలు ఇస్తే ఏదైన ప్రమాదం జరిగితే తల్లిదండ్రులపైన కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ నారాయణ, బిచ్చయ్య, నరేందర్, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మున్సిపల్ కార్మికులకు రేయిన్ కోటులు పంపిణీ

**నారాయణఖేడ్, జూలై 29, ప్రభాతవార్త:** వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని మున్సిపల్ కార్మికులకు సోమవారం రేయిన్ కోటులు, బూట్లు, సేఫ్టీ జాకెట్, గ్లౌజెస్ తదితర వస్తువులను మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శెట్కార్, వైస్ చైర్మన్ దారం శంకర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలంలో కార్మికులు మురుగుకాల్వలను శుభ్రయం చేస్తూ ఉంటారని, అందుకు వారికి అవసరమైన వస్తువులను అందచేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో శానిటేషన్ అధికారి శ్రీనివాస్, కార్మికులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ

**కోహెడ, జూలై 29, ప్రభాతవార్త :** ఇటీవల మండల పరిధిలోని సముద్రాల గ్రామానికి చెందిన బొప్పనపల్లి తిరుపతి కోహెడ మండల కుర్మ సంఘం సహాయకార్యదర్శి తండ్రి బొప్పనపల్లి బీరయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బాధిత కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. మండల కుర్మ సంఘం ఆధ్వర్యంలో 50 కిలలో బియ్యం అందజేశారు. అలాగే ఇటీవల మరణించిన పరివేద గ్రామానికి చెందిన మీస మల్లయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా మండల కుర్మ సంఘం అధ్యక్షులు కోనే శేఖర్ మాట్లాడుతూ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఇటీవల మరణించిన కుటుంబాలను పరామర్శించి బియ్యం వితరణ చేయడం జరుగుతుందన్నారు. కుర్మ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో కుర్మ సంఘం నాయకులు చిగురు కొమురయ్య, చుక్క అశోక్, కూకట్ల శ్రీశైలం, మీసా కొమురయ్య, చిగిరి రాజమల్లయ్య, భూముల కనకయ్య, బొప్పనపల్లి స్వామి, గుడ్ల అశోక్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

**జగదేవ్‌పూర్, జూలై 29 (ప్రభాతవార్త):** మండల కేంద్రంలోని దప్పు కమలమ్మ ఇటీవల మృతిచెందడంతో విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బుద్ద నాగరాజు వారి కుటుంబసభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా కొద్ది రోజుల క్రితం తపాసుపల్లి రమేష్ రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఈ విషయం తెలుసుకొని అతన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ తాము సంపాదించిన సంపాదనలో కొంత మేరకు గ్రామ ప్రజల సేవకు వినియోగిస్తున్నానని, ఆపదలో ఉన్న పేద వారికి ఆర్థిక సహాయం చేయడంలో ఎంతో ఆనందం ఉందని అన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన ఉండాలి : ఎస్ఐ


మాట్లాడుతున్న ఎస్ఐ విజయ్ భాస్కర్

**అక్కన్నపేట, జూలై 29, ప్రభాతవార్త :** ప్రజలు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ విజయభాస్కర్ అన్నారు. సోమవారం పోలీస్ స్టేషన్‌లో ప్రజలకు సైబర్ నేరాలు, గంజాయితోపాటు ఇతర మత్తు పదార్థాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సెల్‌ఫోన్‌లకు గుర్తు తెలియని వ్యక్తులు పంపించే లింకులు ఓపెన్ చేయవద్దని, బ్యాంక్ వివరాలు, ఎటిఎమ్ కార్డుల నంబర్లు ఎవరికి చెప్పవద్దని అకౌంట్‌కు సంబంధించిన సమస్యలు ఉంటే నేరుగా బ్యాంకులకు వెళ్లి పరిష్కరించుకోవాలన్నారు. ప్రజల అశ్రద్ధతోనే సైబర్ నేరాలు జరుగుతున్నాయని, నేరాల పట్ల అవగాహన కలిగి ఉంటే వీటి బారిన పడకుండా జాగ్రత్తగా ఉండవచ్చన్నారు. ప్రజలు పోలీస్ స్టేషన్‌లో ఎలాంటి అవసరం ఉన్నా నేరుగా సంప్రదించాలని, అత్యవసరమైతే 100కు ఫోన్ చేయాలన్నారు.

## ఈత వనం పెంచి ప్రజల ఆరోగ్యాని కాపాడండి
### -నర్సాపూర్ ఎక్సైజ్ ఎస్సై రాఘవేందర్‌రావు

**కౌడిపల్లి, జూలై 29, ప్రభాతవార్త:** వన మహోత్సవంలో భాగంగా ప్రతి గ్రామంలోని గౌడన్నలు ఈత వనం పెంచి, ప్రజల ఆరోగ్యాని కాపాడాలని నర్సాపూర్ ఎక్సైజ్ ఎస్సై రాఘవేందర్‌రావు పిలుపునిచ్చారు. సోమవారం నాడు వన మహోత్సవంలో భాగంగా మండల పరిధిలోని కొట్టాల, వెల్మకన్నె గ్రామ చెరువు కట్టలపై నర్సాపూర్ ఎక్సైజ్ అధికారుల ఆధ్వర్యంలో ఈత మొక్కలను నాటినారు. ఈ సందర్భంగా ఎస్సై రాఘవేందర్‌రావు మాట్లాడుతూ ఈత వనాలు లేకపోతే కల్తీకల్లు ద్వారా సామాన్య ప్రజల ఆరోగ్య క్షీణించే ప్రమాదం ఉన్నందున గ్రామస్థులు, గౌడ సంఘం సభ్యులు క్రమంతప్పకుండా ఈత మొక్కలను నాటి, వాటి పరరక్షణ బాధ్యత తీసుకోవాలని ఆయన కోరారు. ప్రతి గ్రామ పెద్దచెరువు కట్టలపై, కుంటలు, బీడు భూములల్లో ఈతవనం పెంచినట్లైతే స్వచ్ఛమైన కల్లు వస్తుందని, దీంతో ప్రజల ఆరోగ్యాని కాపాడడేమే కాకుండ మానవుల మూత్రపిందాల శుద్ధి కేవలం కల్లు ద్వారానే జరుగుతుందని డాక్టర్లే ధృవీకరణ చేసిన విషయాని ఆయన గుర్తు చేశారు. వెల్మకన్నె అమ్మక చెరువు, కొట్టాల, లింగంపల్లి గ్రామాలలో ఈత మొక్కలను గౌడన్నలతో పాటు గ్రామ ప్రజలచేత ఎక్సైజ్ అధికారులు నాటించారు. ఈ కార్యక్రమంలో ఈయనతోపాటు ఎస్సై అజీజ్ అహ్మద్, హెడ్ కానిస్టేబుల్ తిరుమలయ్య, సిబ్బంది ప్రణయ్, సాయికిరణ్, అన్నపూర్ణ, మాజీ సర్పంచ్ రాజేందర్, పంచాయతీ కార్యదర్శి ప్రవీన్‌రెడ్డి, గౌడ సంఘం సభ్యులు గంగాగౌడు, యాదుల్ గౌడు, రవిగౌడు, శివ గౌడు, గ్రామస్థులు తదితరలు పాల్గొన్నారు.

## శ్రీనివాస్‌రావుకు గురుకుల్ బుక్ ఆఫ్ ది ఇయర్ అవార్డు

**ఘట్‌కేసర్, జూలై 29, ప్రభాతవార్త:** ఏయూ సహాయ ప్రొఫెసర్ డాక్టర్ మహిపతి శ్రీనివాస్‌రావు రాసిన పుస్తకానికి గురుకుల్ బుక్ ఆఫ్‌ది ఇయర్ అవార్డు లభించింది. ఘ ట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురా గ్ విశ్వవిద్యాలయం అడ్మిషన్స్ డైరక్టర్ డాక్టర్ మహిపతి శ్రీనివాస్‌రావు రాసిన స్పీక్‌టూ రీచ్‌పీక్స్ అనే బుక్ విద్యార్థులకు, ఉద్యో గులకు, పారిశ్రామిక వేత్తలకు వ్యక్తిగత, భావవ్యక్తీకరణ నైపుణ్యతతో పాటు, ఉప న్యాస కళలు పెంపొందించుకోవడానికి దోహ ద పడుతున్నందున గురుకుల్ ఆఫ్‌ది ఇయర్ అవా ర్డుకు ఎంపిక చేశారు. హైదరాబా ద్‌లోని ఓ హోటల్లో జరిగిన కార్యక్రమంలో గురుకుల్ పబ్లిష్ ఫౌండర్ వినీత్ గేరా, బెంగుళూరు జీరో డిఫెక్ట్ కన్సల్టెన్సీ సీఈఓ డాక్టర్ ఎస్ఎం. జగదీష్‌ల చేతుల మీదుగా శ్రీనివాస్‌రావు అవార్డును అందుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను రాసిన పుస్తకం ఆమెజాన్ బెస్ట్ సెల్లర్ అవార్డు అందించా రని, ఈబుక్ రాయడానికి సహ కరించి ముందుకు నడిపిన ఏయూ యాజమాన్య ంతో పాటు తన మాతృమూర్తి సౌభాగ్య మ్మ, సతిమణీ ఎన్.అరుణ్‌కుమార్, సోదరి ఎం. గాయత్రీ, కుమార్తె ఎం.వీణారావులతో పాటు పుస్తకం ప్రాధాన్యతపై గురుకుతల్ బుక్ ఆఫ్‌ది ఇయర్ అవార్డు అందజేసిన ఫౌం డర్ వినీత్‌గేరాకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అవార్డు సందర్భంగా శ్రీనివాస్‌రావును అనురాగ్ వర్సిటీ సీఈఓ ఎస్.నీలిమ, వీసీ, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.